క్లుప్తంగా

జీపీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా రాజేందర్



దుగ్గొండి : సీఐటీయూ అనుబంధ గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా ఉపాధ్యక్షుడిగా మండలంలోని నాచినపల్లికి చెందిన పుట్టపాక రాజేందర్ ఎంపికయ్యారు. ఈ మేరకు ఆ సంఘం రాష్ట్ర కార్యదర్శి చాగంటి వెంకటయ్య, జిల్లా అధ్యక్షుడు గూడెల్లి ఉప్పలయ్య శుక్రవారం నియామక పత్రం అందించారు. రాజేందర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తామన్నారు.

సీసీ రోడ్డు పనులు ప్రారంభం

నర్సంపేట రూరల్ : మండలంలోని రామవరం పరిధిలోని రంగంపల్లి బీసీ కాలనీలో రూ. 10 లక్షలతో సీసీ రోడ్డు మంజూరు కాగా శుక్రవారం ఎంపీపీ మోతె కళావతిపద్మనాభరెడ్డి, జెడ్పీటీసీ కోమాండ్ల జయగోపాల్‌రెడ్డి, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు కోడారి రవి ప్రారంభించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు నామాల సత్యనారాయణ, ఎంపీటీసీ ఊల్లెరావు రజిత, ఉపసర్పంచ్ విమలశంకర్, పంచాయతీ కార్యదర్శి వీరేశ్, వార్డు సభ్యులు, పాల్గొన్నారు.

ఘనంగా స్వయంపాలన

ఖానాపురం: మండలంలోని దబ్బీరుపేట ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం స్వయంపాలన దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు విద్యాబోధన చేశారు. హెచ్ఎంగా సాయిప్రియ, ఉపాధ్యాయులుగా వర్షిత, రచన, సాత్విక, పూజ, వైష్ణవి, అక్షిత్, నసీరేలు వ్యవహరించారు. కార్యక్రమంలో హెచ్ఎం మోతీలాల్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

'రేవూరి' గెలుపునకు కృషి చేయాలి

చెన్నారావుపేట: బీజేపీ రాష్ట్ర నాయకుడు, మాజీ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి గెలుపు కోసం కార్యకర్తలు కృషి చేయాలని మండల ఇన్‌చార్జ్ గటిక అజయ్‌కుమార్ పిలుపునిచ్చారు. మండలంలోని అమీనాబాద్‌లో 209, 210 బూత్ కమిటీలు శుక్రవారం వేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్యకర్తలు సమన్వయంతో పార్టీ అభివృద్ధి కోసం పనిచేయాలన్నారు. నియోజకవర్గ కన్వీనర్ వడ్డెపల్లి నర్సింహులు, సుదర్శన్, సీనియర్ నా యకులు అంబాల రాంగోపాల్, పులి ప్రసాద్, మాచర్ల రాజేందర్, కక్కెర్ల అనిల్‌కుమార్‌గౌడ్, సుధాకర్‌గౌడ్ బూత్ అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బహ్మోత్సవాలు

రాయపర్తి: మండలంలోని సన్నూరు వేంకటేశ్వరపల్లిలోని వేంకటేశ్వరస్వామి ఆలయంలో బ్రహ్మోత్సవాలు కొనసాగుతున్నాయి. శుక్రవారం వేంకటేశ్వరస్వామిని శేషవాహనంపై ఊరేగించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, ధర్మకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ పాలిత రాష్ట్రాల బడ్జెట్

చెన్నారావుపేట : కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్పొరేట్, బీజేపీ పాలిత రాష్ట్రాల బడ్జెట్ మాత్రమేనని మాలమహానాడు జిల్లా అధ్యక్షుడు సాధు నర్సింగరావు అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్పొరేట్ శక్తులకు, బీజేపీ పాలిత రాష్ట్రాలకు, ఎన్నికలు జరిగే రాష్ట్రాలకు ప్రవేశపెట్టిన బడ్జెట్‌గానే ఉందన్నారు. పేద, మధ్య తరగతి కుటుంబాలను కొట్టి అదానీ, అంబాని లాంటి దిగ్గజాలకు పంచిపెట్టే విధంగా రూపొందించారని ఎద్దేవా చేశారు.

భూ కబ్జాదారులపై చర్య తీసుకోవాలి



నర్సంపేట: ప్రభుత్వ భూములను ఆక్రమించుకుని వ్యాపారం చేస్తున్న భూ కబ్జాదారులపై చర్యలు తీసుకోవాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యుడు పంజాల రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు సీపీఐ మండల సమితి ఆధ్వర్యంలో శుక్రవారం తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం తహసీల్దార్ రామ్మూర్తికి వినతిపత్రం అందజేశారు. మాధన్నపేట రోడ్డులోని ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని పది సంవత్సరాలుగా నివాసం ఉంటున్న ప్రజలకు పట్టాలివ్వాలని కోరారు. అసైన్డ్ భూముల్లో రియల్ ఎస్టేట్ వ్యాపారం, అక్రమ కట్టడాలు జరుగుతున్నా అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదన్నారు. ఇప్పటికైనా అసైన్డ్ భూములను కాపాడాలని కోరారు. కార్యక్రమంలో గడ్డం యాకయ్య, సీపీఐ జిల్లా నాయకులు మియాపురం గోవర్ధన్, అయితే యాకుబ్, కవిత, గడ్డం నాగరాజు, స్వామి, పిట్టల సతీష్, ఓములు, మ మత, శైలజ, మంజుల, అశోక్, పాల్గొన్నారు.

'ఏసీడీ'ని ఉపసంహరించుకోవాలి

● ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి రమేష్



నర్సంపేట : ధర్నా చేస్తున్న నాయకులు

నర్సంపేట: పేద, మధ్య తరగతి ప్రజానీకంపై మోపిన అడిషనల్ కన్జప్షన్ డిపాజిట్ (ఏసీడీ) భారాన్ని ఉపసంహరించుకుని రైతులకు నాణ్యమైన ఉచిత 24 గంటల కరెంటు అందించి ఆదుకోవాలని ఎంసీపీఐ(యూ) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బహుజన లెఫ్ట్ ఫ్రంట్ (బీఎల్ఎఫ్), ఎంసీపీఐ(యూ) ఆధ్వర్యంలో నర్సంపేట విద్యుత్ సబ్ స్టేషన్ ఎదుట శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రైతులు యాసంగి సీజన్‌లో పంటలు వేసి పంటలకు సాగునీటికి మోటార్లు పెట్టుకోవడానికి వెళితే కరెంటు లేక అవస్థలు పడుతున్నార న్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం రైతాంగానికి నాణ్యమైన 24 గంటల ఉచిత విద్యుత్ అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎల్ఎఫ్, ఎంసీపీఐ (యూ) డివిజన్ నాయకులు మోటం సురేష్, కుక్కల యాకయ్య, మహ్మద్ పాషా, గణిపాక బిందు, కట్టయ్య, బుచ్చయ్య, పాల్గొన్నారు.

నల్లబెల్లి : ప్రజలపై పెనుభారంగా మారిన అదనపు (ఏసీడీ) విద్యుత్ చార్జీలను వెంటనే తగ్గించాలని ఎంసీపీఐ(యూ) రాష్ట్ర కమిటీ సభ్యుడు కుసుంబ బాబురావు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సబ్‌స్టేషన్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు ఎండీ రాజా సాహెబ్, సాంబయ్య, నాగరాజు, ద్రావిడ్, రాజిరెడ్డి, రమేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

దుగ్గొండి: ప్రభుత్వం విద్యుత్ చార్జీలలో ఏసీడీ పేరుతో అదనపు చార్జీలు వసూలు చేస్తున్నారని నిరసిస్తూ ఎంసీపీఐ నాయకులు మండలంలోని తిమ్మంపేట విద్యుత్ సబ్‌స్టేషన్ ముందు శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆపార్టీ రాష్ట్ర నాయకుడు నాగెల్లి కొంరయ్య మాట్లాడారు. కార్యక్రమంలో డివిజన్ కమిటీ సభ్యులు ఎల్లబోయిన రాజు, తడుక కొసల్య, మొగిలి, పాల్గొన్నారు.

చెన్నారావుపేట: విద్యుత్ అదనపు చార్జీలతో ప్రజలపై మోయలేని భారం పడుతుందని ఎంసీపీఐ (యూ) మండల నాయకులు జన్ను రమేష్ అన్నారు. శుక్రవారం స్థానిక విద్యుత్‌సబ్ స్టేషన్ ఎదుట పార్టీ అధ్యర్యంలో (ఏసీడీ) కండ్లకు గంతలు కట్టుకొని ప్ల కార్డులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఏ ప్రిల్ నుంచి యూనిట్‌కి 30 పైసలు నెలనెలా వేయాలని ఇచ్చిన అనుమతులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. మొర్రి శ్రీను, మొగిళి వెంకట్‌రెడ్డి,రాజిరెడ్డి, అచ్చానాయక్, సాంబయ్య, గోరమియా, తదితరులు పాల్గొన్నారు.

రైతులను విస్మరిస్తే పతనం తప్పదు



సబ్‌స్టేషన్ ఎదుట ఆందోళన చేస్తున్న నాయకులు

నర్సంపేట రూరల్ : రైతులను విస్మరిస్తే బీఆర్ఎస్ ప్రభుత్వానికి పతనం తప్పదని ఎంసీపీఐ(యూ) జిల్లా నాయకుడు కొత్తకొండ రాజమౌళి అన్నారు. మండలంలోని నాగుర్లపల్లి శివారులోని సబ్‌స్టేషన్ ఎదుట రైతులతో కలిసి ఎంసీపీఐ(యూ) నాయకులు విద్యుత్ కోతలను నిరసిస్తూ శుక్రవారం ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా రాజమౌళి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో 24 గంటలు నాణ్యమైన విద్యుత్ రైతులకు అందిస్తున్నామని గొప్పలు చెబుతున్న బీఆర్ఎస్ ప్రభుత్వం నేడు ఆచరణలో పూర్తిగా విఫలమైందని విమర్శించారు. తెలంగాణ వ్యాప్తంగా కోతలు తగ్గించి రైతులకు నాణ్యమైన విద్యుత్‌ను అందించాలని కోరుతూ ఉద్యమాలు ప్రారంభించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కేశెట్టి సదానందం, హనుమాల రమేష్, కర్నె సాంబయ్య, గాదగోని బాబు, ఆకుల రాజేందర్, కందికొండ నర్సింహాస్వామి, వక్కల రాజమౌళి, కేశెట్టి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

ఎఫ్ఏసీగా నవీన్ మిట్టల్‌నే కొనసాగించాలి



రాయపర్తి: ఇంటర్‌బోర్డు ఎఫ్ఏసీగా నవీన్ మిట్టల్‌నే కొనసాగించాలని కోరుతూ స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో శుక్రవారం అధ్యాపకులు ప్లకార్డులను పట్టుకొని నిరసన వ్యక్తం చేశారు. ఇంటర్ విద్య, బోర్డు కమిషనర్‌గా ఇంటర్ వార్షిక పరీక్షలు ముగిసే వరకు కొనసాగించాలని డిమాండ్ చేశారు. అనంతరం ప్రిన్సిపాల్ జయకుమారికి వినతిపత్రం అందజేశారు.జనరల్ సెక్రటరీ రా జిరెడ్డి, గీత, ప్రభాకర్, శ్రీనివాస్, నాగరాజు, ఉపేంద్రాచారి, సుధాకర్, నవీన్‌కుమార్, రాజు, సోమయ్య, పాల్గొన్నారు.

అంతర్గత రోడ్ల అభివృద్ధికి కృషి



పాకాలలో నీటిని పరిశీలిస్తున్న ఎంపీపీ

ఖానాపురం : గ్రామీణ ప్రాంతాల్లోని అంతర్గత రోడ్ల అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందని ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. మండలంలోని పర్శనాయక్‌తండాలో రూ.20 లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులను శుక్రవారం ప్రారంభించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి ప్రత్యేక కృషితో గ్రామీణ ప్రాంతాల్లో రోడ్లన్నీ సీసీ రోడ్లుగా మారుతున్నాయన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ బానోతు వెంకన్న, ఉపసర్పంచ్ వీరన్న, నాయకులు ఉపేందర్‌రెడ్డి, దాసరి రమేష్, బూస అశోక్‌యాదవ్, రవి, రాజు, శంకర్, శ్రీను, దేవేందర్, పర్శనాయక్ పాల్గొన్నారు.

యాసంగికి పూర్తి స్థాయి నీరు...

పాకాల ఆయకట్టులో యాసంగిలో పంటల సాగు కోసం పూర్తిస్థాయిలో నీరు అందించనున్నట్లు ఎంపీపీ వేములపల్లి ప్రకాశ్‌రావు, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ బత్తిని శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. పాకాలలో నీటి మట్టాన్ని శుక్రవారం పరిశీలించారు. రైతుల శ్రేయస్సు కోసం నిరంతరం ఎమ్మెల్యే కృషి చేయడం జరుగుతుందన్నారు. పాకాలలో ప్రస్తుతం 20.6 ఫీట్ల నీరు ఉందని, గోదావరి జలాలతో చెరువును నింపడానికి ఎమ్మెల్యే ప్రణాళికతో ఉన్నట్లు తెలిపారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.

గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలి



అభివృద్ధి పనులను పరిశీలిస్తున్న అధికారులు

నల్లబెల్లి: ప్రజల భాగస్వామ్యంతో అధికారులు, ప్రజాప్రతినిధుల సమన్వయంతో గ్రామాలను ఆదర్శంగా తీర్చిదిద్దాలని నర్సంపేట, వరంగల్ డీఎల్‌పీఓలు వెంకటేశ్వర్లు, ప్రభాకర్ అన్నారు. పంచా యతీ జాతీయ అవార్డుల్లో భాగంగా మండలంలోని రాంపూర్, మేడపల్లి, కొండాపూర్ గ్రామాలను వారు శుక్రవారం సందర్శించారు. పల్లె ప్రగతి పనుల నిర్వహణను వారు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా సర్పంచ్‌లు పంచాయతీ కార్యదర్శులను అభినందించారు. కార్యక్రమంలో మండల పంచాయతీ అధికారి కూచన ప్రకాశ్, సర్పంచ్‌లు చింతపట్ల సురేష్, లావుడ్యా తిరుపతి, గూబ తిరుపతమ్మ, జీపీ కార్యదర్శులు ధర్మేందర్, శ్రవణ్, రంజిత్, రజిత తదితరులు పాల్గొన్నారు.

రైతులకు అనుగుణంగా మెటల్‌రోడ్డు



మెటల్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ కళావతి

సంగెం: మూడు గ్రామాల రైతులకు ఉపయోగపడే విధంగా మెటల్ రోడ్డు ఉంటుందని ఎంపీపీ కళావతి అన్నారు. శుక్రవారం మండలంలోని తిమ్మాపూర్ నుంచి గాంధీనగర్ కెనాల్ వరకు రూ.40 లక్షలతో చేపట్టిన మెటల్ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎన్ఆర్ఈజీఎస్ పథకంలో చేపట్టిన రోడ్డు తిమ్మాపూర్, సంగెం, గాంధీనగర్ గ్రామాల రైతుకు ఎంతో ప్రయోజనంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌లు గుండేటి బాబు, గన్ను శారద, ఎంపీటీసీ మెట్టుపల్లి మల్లయ్య, మాజీ సర్పంచ్ మాదినేని రాంరెడ్డి, నాయకులు మోహన్, కోటి, చంద్రశేఖర్, నాగార్జున శర్మ, సదయ్య, మల్లికార్జున్, సంపత్, పీఆర్ ఏఈ రమేష్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మహాసభలను విజయవంతం చేయాలి



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న పీఓడబ్ల్యూ నాయకులు

నర్సంపేట : మహబూబాబాద్‌లో ఈనెల 7,8 తేదీల్లో జరిగే ప్రగతిశీల మహిళా సంఘం రాష్ట్ర సహాసభలను విజయవంతం చేయాలని పీఓడబ్ల్యూ జిల్లా కార్యదర్శి పూలక్క పిలుపునిచ్చారు. సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ పార్టీ కార్యాలయంలో మహాసభల వాల్‌పోస్టర్లను శుక్రవారం ఆవిష్కరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మహిళలపై దేశవ్యాప్తంగా వేధింపులు, దాడులు జరుగుతున్నాయన్నారు. పార్లమెంట్, అసెంబ్లీలో సైతం మహిళా ప్రతినిధులకు రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మహిళా సంఘం జిల్లా నాయకులు రాజక్క, మౌనిక, నర్సక్క, మంజుల, సుమలత, తదితరులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారంపై అసెంబ్లీలో మాట్లాడాలి

చెన్నారావుపేట : అసెంబ్లీలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి గీత కార్మికుల సమస్యల పరిష్కారంపై మాట్లాడాలని సర్వాయి పాపన్న మోకుదెబ్బ గౌడ సంఘం జిల్లా యూత్ అధ్యక్షుడు కొల్లెపు గణేష్‌గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రతి సొసైటీకి 560 జీఓ ప్రకారంగా 5 ఎకరాల భూమిని కేటాయించాలన్నారు. హైబ్రిడ్ మొక్కలు పెట్టి చెట్లు ఎక్కే మిషన్లు అందించాలన్నారు. గీత కార్మికుల ప్రతి సమస్య పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

భవనాలు పూర్తి చేసి అప్పగిస్తే స్వాగతిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

నర్సంపేట : కుల సంఘాల భవనాలు పూర్తి చేసి అప్పగిస్తే స్వాగతిస్తామని పీసీసీ సభ్యుడు పెండెం రామానంద్, నియోజకవర్గ కన్వీనర్ తక్కళ్లపల్లి రవీందర్‌రావు, మునిసిపల్ ఫ్లోర్ లీడర్ వేముల సాంబయ్యగౌడ్, ఓబీసీ జిల్లా అధ్యక్షుడు ఓర్సు తిరుపతిలు అన్నారు. పట్టణంలోని ఆర్అండ్‌బీ అతిథి గృహంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీపై ఆరోపణలు చేయడం సరికాదన్నారు. కుల సంఘాలకు ఆంక్షలు లేకుండా భవనాలు నిర్మించాలన్నారు. టీయూఎఫ్ఐడీసీ గ్రాంటు అప్పుతో కూడుకుందని, దీనిని ప్రభుత్వ మునిసిపల్ సొంత స్థలాల్లోనే ప్రజా సరఫరా పనులు చేపట్టాలన్నారు. ఇందుకు విరుద్ధంగా నిబంధనలు గాలికి వదిలేసి ఓట్ల కోసం భవనాలు మంజూరైనట్లు ప్రొసీడింగ్ ప్రతి చూపించారన్నారు. ప్రజలను మోసం చేయడం బీఆర్ఎస్‌కు వెన్నతో పెట్టిన విద్య అన్నారు. సమావేశంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు బత్తిని రాజేందర్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, వినోదసాంబయ్య, మాజీ వార్డు మెంబర్ రమేష్, పట్టణ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మనీష్, చరణ్‌గౌడ్, రవి, మదన్‌గౌడ్, రమేష్, క్రాంతిరెడ్డి, పాల్గొన్నారు.

రుణ చెల్లింపుల్లో సంఘం సభ్యులదే బాధ్యత



సమావేశంలో మాట్లాడుతున్న డీపీఎం దయాకర్

దుగ్గొండి : డ్వాక్రా స్వయం సహాయక సంఘాల సభ్యులు బ్యాంకు అప్పులు గానీ, స్త్రీనిధి అప్పుల చెల్లింపుల్లో సంఘ సభ్యులదే పూర్తి బాధ్యత అని డీపీఎం దయాకర్ అన్నారు. మండలంలోని మందపల్లిలో వీఓ సంఘంలో అవకతవకలు జరిగాయని పెండ్యాల రమాదేవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శుక్రవారం గ్రామంలో విచారణ చేపట్టారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వీఓ సంఘంలో ప్రత్యేక ఆడిటర్‌తో ఆడిట్ చేయించామన్నారు. అయితే వీఓలో ఎలాంటి అవకతవకలు జరగలేదని తేలిందన్నారు. సంఘాలు తీసుకున్న అప్పు వారు ఇతరులు ఎవరికి ఇచ్చినా ఐకేపీ ఉద్యోగులకు సంబంధం లేదన్నారు. సీసీ, వీఓఏలు సంఘాల డబ్బులు దుర్వినియోగం చేశారనే దానికి ఆధారాలు లభించలేదన్నారు. సంఘాల మహిళలు వారి అప్పులు వారే తీసుకుని ఆర్థికంగా అభివృద్ధి చెందాలే గానీ ఇతరులకు ఇచ్చి ఇబ్బందులు పడవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏపీఎం రాజుకుమార్, డీఎంజీ వెంకట్, స్త్రీనిధి మేనేజర్ క్రాంతి, సీసీ శ్రీలత, కమల, ఆడిటర్లు మండల సమాఖ్య కార్యదర్శి సింగతి రజిత, తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవా పురస్కారాలకు దరఖాస్తుల ఆహ్వానం

వర్ధన్నపేట : ప్రతిష్టాత్మకమైన జాతీయ ఉత్తమ సేవా పురస్కారాలు వర్ధన్నపేట, హసన్‌పర్తి, హన్మకొండ మండలాల్లో ప్రజాసేవకులు, స్వచ్ఛంద సంస్థలు, మీడియా రంగం, ప్రభుత్వ, ప్రైవేట్ రంగాల్లో పని చేస్తున్న ఉద్యోగులను గుర్తించి ఉత్తమ సేవా పురస్కారాలు ఇవ్వనున్నట్లు మీడియా అకాడమీ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా జాతీయ అధ్యక్షుడు డాక్టర్ ఇసంపెల్లి వేణు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ అంబేద్కర్ జాతీయ అవార్డు, ఉత్తమ సేవా అవార్డు, జ్యోతిరావుపూలే అవార్డు, సావిత్రిబాయి పూలే, మదర్‌థెరిస్సా అవార్డు, ఉత్తమ జర్నలిస్టు అవార్డు ఇవ్వడం జరుగుతుందన్నారు. దేశ వ్యాప్తంగా స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్న వారిని ఈ అవార్డులను అందచేస్తుందన్నారు. ఫిబ్రవరి 18న వర్ధన్నపేట మండల కేంద్రంలోని భారతి డిగ్రీ కళాశాలలో అవార్డు ఫంక్షన్ నిర్వహిస్తున్నామన్నారు. ప్రజా సేవలు నిర్వహిస్తున్న ప్రతినిధులు 9393184568, 9701244568 ఫోన్ నెంబర్ల ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకోవాలని ఇసంపెల్లి వేణు కోరారు.

నేత్రాల సమస్యను తీర్చేందుకే 'కంటి వెలుగు'

● డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్



నర్సంపేట రూరల్ : ప్రజలతో మాట్లాడుతున్న డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాశ్

నర్సంపేట రూరల్ : గ్రామాల్లో కంటి సమస్యలతో ప్రజలు బాధపడుతున్నారని, ఆ సమస్యను తీర్చేందుకే ప్రభుత్వం కంటివెలుగు కార్యక్రమాన్ని తీసుకొచ్చిందని డిప్యూటీ డీఎంహెచ్ఓ ప్రకాష్ అన్నారు. మండలంలోని ఆకులతండా గ్రామపంచాయతీ ఆవరణలో నిర్వహిస్తున్న కంటి వెలుగు కార్యక్రమాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బందికి, వైద్యాధికారి పలు సూచనలు సలహాలు అందించారు. ప్రతి ఒక్కరూ కంటి వెలుగు కార్యక్రమానికి హాజరై పరీక్షలు నిర్వహించుకోవాలని సూచించారు. ఆయన వెంట భాంజీపేట ప్రాథమిక వైద్యాధికారి అరణ్‌చంద్ర,కార్యదర్శి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

'కంటి వెలుగు'లో మందుబాబుల హల్‌చల్

కంటి వెలుగు కార్యక్రమంలో మందుబాబులు హల్‌చల్ చేసిన ఘటన గురువారం సాయంత్రం చోటుచేసుకోగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. స్థానికుల కథనం ప్రకారం.. కంటి వెలుగు కార్యక్ర మాన్ని మండలంలోని ఆకులతండా జీపీ కార్యాలయంలో గురువారం ఉదయం అధికారులు, ప్రజాప్రతినిధుల ఆధ్వర్యంలో లాంఛనంగా ప్రారంభించారు. శిబిరంలో ఉదయం నుంచి సాయంత్రం వరకు వచ్చిన ప్రజలకు కంటి పరీక్షలు నిర్వహించారు. సాయంత్రం సమయంలో ఇద్దరు మందుబాబులు మద్యం సేవించి వచ్చి హల్‌చల్ చేశారు. వైద్య సిబ్బందిపై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ దుర్భాషలాడుతూ వారిని శిబిరం నుంచి ఇంటికి వెళ్లకుండా అడ్డుకున్నారు. చుట్టు పక్కలవా రు వచ్చి మందుబాబులను నిలదీసి వైద్య సిబ్బందిని ఎందుకు అడ్డుకుంటున్నారన్నారు. స్థానికులపై మందుబాబులు విరుచుకపడి ఒకరిపై ఇటుకతో దాడి చేయడంతో ఇరువర్గాల మధ్య ఘర్షణకు దా రితీసింది. ఈ పంచాయితీ కాస్త శుక్రవారం పోలీ స్ స్టేషన్‌కు చేరి ఇరువర్గాల వారు పరస్పరం ఫిర్యాదు చేసుకున్నారు. శుక్రవారం డిప్యూటీ డీఎంహెచ్ఓ కంటివెలుగు శిబిరం వద్దకు విచ్చేసి జరిగిన ఘటనపై ఆరా తీశారు.

తెగుళ్ల నివారణకు సూచనలు పాటించాలి



ఖానాపురం : పంటల్లో వచ్చే తెగుళ్ల నివారణకు వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలని ఏఓ భోగ శ్రీనివాస్ సూచించారు. మండలంలోని కీర్యతండా, దబ్బీరుపేట, అశోక్‌నగర్ గ్రామాల్లోని వరి, మొక్కజొన్న పంటలను ఆయన పరిశీలించారు. అనంతరం ఏఓ మాట్లాడుతూ మొక్కజొన్న పంటలో భాస్వర మూలక లోపం కనిపిస్తుందని, ఆకుల అంచుల వెంబడి ఉదావర్ణంలో లక్షణాలు స్పష్టంగా కనిపిస్తున్నాయన్నారు. నివారణకు డీఏపీ ఒక స్ప్రే పంపుకు 400 గ్రాములు లేదా (19-19-19) 100 గ్రాములు, ఏదైనా కత్తెర పురుగు నివారణకు (అసిఫెట్ లేదా క్లోరాంత నిలిప్రోల్, నోవలూరాన్)తో కలిపి ఐదు రోజుల విరామంతో రెండుసార్లు పిచికారి చేయాలన్నారు. కార్యక్రమంలో ఏఈఓ నాగరాణి, రైతులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ



నర్సంపేట: మృతదేహంపై పూలమాల వేస్తున్న కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్



ఖానాపురం : యాకయ్యను పరామర్శిస్తున్న దొంతి

నర్సంపేట: చెన్నారావుపేట పీఏసీఎస్ మాజీ చైర్మన్, ప్రస్తుత పాలక మండలి సభ్యుడు రాదారపు సాంబరెడ్డి అకాల మృతిచెందగా బాధిత కుటుంబాన్ని రెడ్డి జేఏసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోపు జయపాల్‌రెడ్డి, కంది గోపాల్‌రెడ్డితో పాటు పలువురు శుక్రవారం పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం అంత్యక్రియల్లో పాల్గొన్నారు. పరామర్శించిన వారిలో బక్కారెడ్డి, సత్యనారాయణరెడ్డి, సతీష్‌రెడ్డి, రామిరెడ్డి, తిరుపతిరెడ్డి, లింగారెడ్డి, సంజీవరెడ్డి, మహేందర్‌రెడ్డి, నర్సింహారెడ్డి, నారాయణరెడ్డి, ఉన్నారు. అలాగే పట్టణంలోని పదవ వార్డు సంజీవ్‌గాంధీ నగర్‌కు చెందిన తుమ్మ విజేందర్ శుక్రవారం మృతి చెందాడు. కౌన్సిలర్ నాగిశెట్టి పద్మప్రసాద్ మృతదేహంపై పూలమాల వేసి నివాళులు అర్పించారు. వారి వెంట దేవండ్ల రాంబాబు, నాగిశెట్టి ప్రవీణ్, ఎదురబోయిన రామస్వామి, పస్తం ఎల్లస్వామి, మామిడాల బిక్షపతి, సత్యం, కృష్ణ, శ్రీకాంత్ ఉన్నారు.

ఖానాపురం: మండలంలోని అయోధ్యనగర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు యాకయ్య అనారోగ్యంతో బాధపడుతున్నాడు. మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి శుక్రవారం పరామర్శించారు. ఆయన వెంట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రెడ్డి, మండల పార్టీ అ ధ్యక్షుడు హరిబాబు, రాములు, జగన్, కందుల సాంబయ్య, రాజు, రమేష్, ఉన్నారు.

పర్వతగిరి : మండలంలోని ఇస్లావత్ తండా పరిధిలోని ధరమ్‌సోత్‌తండాకు చెందిన అజ్మీరా వాలి ఇటీవల మృతి చెందింది. సర్పంచ్ రమేష్ నాయక్, జిల్లా కోఆప్షన్ సభ్యుడు సర్వర్ శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. వాలి కుమారుడిని ఎమ్మెల్యే సహకారంతో గురుకుల పాఠశాలలో చేర్పిస్తామని తెలిపారు.

వైఎస్సార్ అభిమానికి సన్మానం



పులి మంజులను సన్మానిస్తున్న వైఎస్ షర్మిల

చెన్నారావుపేట : ప్రజా ప్రస్థానం పాదయాత్రలో వైఎ స్సార్ అభిమానికి వైఎస్సార్ టీపీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల ఘనంగా సన్మానించారు. రెండు నెలల క్రితం షర్మిల పాదయాత్రను అడ్డుకుని లింగగిరి క్రాస్ రోడ్‌లోని వైఎస్సార్ విగ్రహాన్ని కాల్చుతున్న బీఆర్ఎస్ నాయకులను ఇదే గ్రామానికి చెందిన పులి మంజుల అడ్డుకుంది. దీంతో గురువారం ప్రారంభమైన పాదయాత్రలో మంజులకు కృతజ్ఞతలు తెలుపుతూ శాలువాతో సన్మానించింది.